**Eenadu**

# 25నుంచి ఏపీ టెట్ పరీక్షా కేంద్రాల ఆప్షన్లు

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(ఏపీ టెట్) దరఖాస్తు రుసుము చెల్లించేందుకు తుదిగడువు మంగళవారం రాత్రి 12గంటలతో ముగియనుందని టెట్ కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించేందుకు 23వరకు గడువు ఉన్నట్లు వెల్లడించారు. సోమవారం సాయంత్రానికి పేపర్-1కు 1,41,551, పేపర్-2ఏకు 1,61,571, పేపర్-2బీకు 13,608 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రం ఎంపికకు సంబంధించిన 24న అభ్యర్థులకు ఫోన్ ద్వారా సంక్షిప్త సందేశాలు పంపుతామని, 25 నుంచి 29వరకు ఆన్‌లైన్‌లో తమకు నచ్చిన పరీక్షా కేంద్రాన్ని అభ్యర్థులు ఎంపిక చేసుకోవచ్చని వెల్లడించారు. ఏమైనా సందేహాలు ఉంటే 9505619127, 9505780616, 9505853627లో సంప్రదించవచ్చని, ఇప్పటి వరకు 8వేల కాల్స్‌కు సంబంధించి సందేహాలు నివృత్తి చేశామని తెలిపారు.